epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 153 | ఆదివారం | 10.11.2024

## నర్సయ్య బతుకు
# రోడ్డు పాలు
### అభివృద్ధి పేరుతో అన్యాయం

- సీసీ రోడ్డుకు అడ్డుగా ఉందని ఇల్లు కూల్చివేత
- మూడు రోజుల్లో కట్టిస్తామని ముఖం చాటేసిన ప్రజాప్రతినిధులు
- మూడేళ్లుగా రోడ్డుపై జీవిస్తున్న వృద్ధుడు
- బీఆర్ఎస్ హయాంలో ప్రజాప్రతినిధుల నిర్వాకం

ఊరు అభివృద్ధి అంటే.. ఊళ్లో వాళ్లంతా బాగుండడం.. కానీ.. కొందరు ప్రజాప్రతినిధులు మాత్రం ఊళ్లో వాళ్లు ఎలా ఉంటే మాకేంటి అన్నట్టుగా వ్యహరిస్తున్నారు. వచ్చిన నిధులను పొతం పెట్టేందుకు అవసరంలేని పనులు చేయడం.. అందుకు అడ్డు వచ్చిన వారిని నయానో భయానో మొప్పించి వాటిని పూర్తి చేసుకోవడమే ఆ లీడర్ల పని.. అయితే అలా చేసిన పనుల్లో ఓ అభం శుభం తెలియని వృద్ధుడు బలయ్యాడు. అభివృద్ధి ముసుగులో వారు చేసిన పనికి ఆ వృద్ధుడి జీవితం 'రోడ్డు' పాలైంది. ఎండకు ఎండుతూ.. వానకు నానుతూ.. చలికి వణుకుతూ.. ఓ చెట్టు కింద జీవశ్చవంలా బతుకీడుస్తున్న ఆ వృద్ధుడిపై 'మన చౌరాస్తా' ప్రత్యేక కథనం..

- ఉప్పలంచి నరేందర్ / మన చౌరాస్తా

మన చౌరాస్తా ప్రత్యేక కథన




కూల్చివేసిన ఇంటి స్థలం వద్ద నర్సయ్య



రోజువారి నివేదిక **2**

## ఇన్ టైంలో ఇవ్వాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



సమన్యాయం కోసమే **3**

## సమగ్ర కుటుంబ సర్వే

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం



చేర్యాల డివిజన్ కోసం **3**

## అలుపెరుగని పోరాటం

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మోకు

General News

# నర్సయ్య బతుకు రోడ్డు పాలు



## అభివృద్ధి పేరుతో అన్యాయం

- సీసీ రోడ్డుకు అడ్డుగా ఉందని ఇల్లు కూల్చివేత
- మూడు రోజుల్లో కట్టిస్తామని.. ముఖం చాటేసిన ప్రజాప్రతినిధులు
- మూడేళ్లుగా రోడ్డుపై జీవిస్తున్న వృద్ధుడు
- బీఆర్ఎస్ హయాంలో నిర్వాకం

ఉప్పలంచి నరేందర్ / మన చౌరాస్తా :


అభివృద్ధి ముసుగులో కొందరు ప్రజాప్రతినిధులు ఓ వృద్ధుడిని రోడ్డు పాలుజేశారు. గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు ఆ వృద్ధుడి పెంకుటిల్లును అడ్డుగా ఉందని మళ్లీ కట్టిస్తామని నమ్మబలికి కూల్చివేసి ఆపై ముఖం చాటేశారు. దీంతో దిక్కుముక్కులేని ఆ వృద్ధుడు రోడ్డు పక్కనే ఉన్న ఓ చెట్టు కింద ఉంటూ ఇరుగు పొరుగు వారి నుంచి భిక్షటన చేస్తూ జీవిస్తున్నాడు.

### అసలు కథ ఇది..

జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్లకు చెందిన సానికె నర్సయ్యకు గ్రామంలోని ఊరి చివరలో ఉన్న జాలుగళ్ల దారిలో పెంకుటిల్లు ఉంది. అయితే బీఆర్ఎస్ సర్కారు హయాంలో లింగాలఘణపురం మండలానికి పెద్ద మొత్తంలో అభివృద్ధి నిధులు రావడంతో నెల్లుట్లకు చెందిన అప్పటి ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్‌రెడ్డి గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామంలోని దాదాపు అన్ని అంతర్గ రోడ్లకు సీసీ పోశారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అవసరం లేని చోట కూడా సీసీ రోడ్లు వేసి బిల్లులు దండుకుని నిధులు వృథా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు గ్రామ శివారులోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌కు వేసిన రోడ్డే ఉదాహారణగా చెప్పవచ్చు. ఇదే సమయంలో ఊరు చివరలో ఉన్న జాలగళ్ల (నెల్లుట్ల చెరువు నీరు వెళ్లే దారి వైపు) రోడ్డులో సీసీ వేశారు. ఈ దారిలో నర్సయ్యకు చెందిన పెంకుటిల్లు అడ్డుగా ఉండడంతో దానిని తొలగించి రోడ్డు వేశారు. అయితే రోడ్డు వేసే సమయంలో సర్పంచ్, ఎంపీపీతో పాటు నాటి అధికారులు మూడు రోజుల్లో తనకు ఇల్లు కట్టిస్తానని చెప్పారని నర్సయ్య పేర్కొన్నారు. ఇందు కోసం అప్పుడు ఇసుక తెప్పించి తన భూమిలో పోశారని తెలిపారు. కానీ రోడ్డు పనులు పూర్తయ్యాక తనను పట్టించుకోలేదని వాపోయాడు. చాలా సార్లు వారికి ఇంటికి వెళ్లి ప్రాధేయపడ్డానని చెప్పారు. చేసేది లేక నాటి నుంచి ఇలా చెట్టుకిందే ఉంటున్నానని దీనంగా వివరించాడు.

### దిక్కులేని జీవిలా..

నెల్లుట్లకు చెందిన సానికె నర్సయ్య ప్రస్తుతం సోదరుడితో పాటు కుమారుడు వినోద్ ఉన్నారు. అయితే వయసులో ఉన్న సమయంలో బతుకు దెరువు కోసం ఆయన బొంబాయికి వెళ్లాడు. తిరిగి వచ్చాక కుమారుడి చిన్న వయసులోని నర్సయ్య భార్య మృతి చెందింది. దీంతో కూమారుడిని అమ్మవాళ్లు తీసుకెళ్లి పెంచి పెద్ద చేశారు. భార్య చనిపోయిన నాటి నుంచి నర్సయ్య ఒంటరిగా జీవిస్తున్నాడు. ఇప్పుడు ఉన్న ఇల్లు కూడా పోవడంతో మూడేళ్లుగా దిక్కులేని జీవిలా బతుకీడుస్తున్నాడు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి వీధిపాలైన నర్సయ్యకు ఓ గూడు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



సీసీ రోడ్డు పక్కన దీనంగా కూర్చన్న నర్సయ్య

### మేం కూల్చలేదు..

గ్రామంలో అభివృద్ధి పనులు చేసింది వాస్తవమే. కానీ దాని కోసం మేము ఎవరి ఇండ్లను కూల్చలేదు. నర్సయ్య ఇల్లు అప్పటికే శిథిలావస్థలలో ఉంది. అందుకే కూలిపోయింది. ఆ సమయంలో ప్రభుత్వం నుంచి ఇల్లు వచ్చేలా చూస్తామని మాత్రమే చెప్పాం. అంతే తప్ప మా సొంత డబ్బులతో అయితే కట్టి ఇవ్వం కదా.

- చిట్ల స్వరూప భూపాల్‌రెడ్డి,
నెల్లుట్ల తాజా మాజీ సర్పంచ్

### చూస్తే బాదేస్తుంది..

గ్రామంలో చెట్టు కింద జీవిస్తున్న నర్సయ్యను చూస్తే బాదేస్తుంది. గతంలో ఉన్న సర్పంచ్ ఇల్లు కట్టిస్తానన్నారని ఆయన చెప్పాడు. కానీ వారి పదవి అయిపోయింది కదా.. వారు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ప్రభుత్వంలో వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో నర్సయ్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తాం. పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఈ విషయంపై ఇందిరమ్మ కమిటీ వారికి కూడా చెప్పాను.

- రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి,
పంచాయతీ కార్యదర్శి, నెల్లుట్ల



# రోజువారి నివేదికలను ఇన్‌టైమ్‌లో ఇవ్వాలి

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

**జనగామ , మన చౌరాస్తా :** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే తీరుపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి అధికారులతో శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారాల పూరింపుపై మరింత అవగాహన పెంచుకొని ఎటువంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్యుమేరేటర్స్ లకు పూర్తి అవగాహన వచ్చేవరకు సూపర్వైజర్స్ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ప్రధానంగా సమగ్ర కుటుంబ సర్వేలో అడగవలసిన ప్రశ్నలపై అవగాహన పెంచుకోవాలని సర్వే వేగవంతం అయ్యేందుకు ధృవీకరణ పత్రాలను కూడా సిద్ధం చేసి ఉంచుకోవాలని కుటుంబ సభ్యులకు చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే సాయంత్రం ఐదు గంటలకు గూగుల్ షీట్ లో అప్లోడ్ ప్రారంభించాలని.. సాయంత్రం 6 గంటలకు పూర్తి సమాచారం జిల్లా కేంద్రానికి అందాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ కలెక్టర్లు సుహాసిని, సుశీల, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సరిత, డి ఆర్ డి ఓ వసంత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం మనిషికి పునర్జన్మనిస్తుంది

**సూర్యాపేట, మన చౌరాస్తా :** రక్తం దానం చేస్తే ఆపదలో ఉన్న వారికి ప్రాణం పోసి పునర్జన్మ ఇచ్చిన వారవుతారని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. శనివారం ఆత్మకూర్ (ఎస్) మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో మద్యపాన నిషేధ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తం అందక ప్రతి రోజూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా గట్టిగల్లులో మద్యపానం నిషేధం ప్రారంభించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. రాజకీయాలకతీతంగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మద్యపాన నిషేధం బాటలో పరిసర గ్రామాలు నడుస్తున్నాయన్నారు. ఆత్మకూరు మండలం అంటేనే న్యాయ పోరాటంలో చైతన్యవంతమైనదని అన్యాయం ఎక్కడ జరిగిన న్యాయ పోరాటం చేయడంలో ఆత్మకూరు గ్రామాల ప్రజలు ముందుంటారని అన్నారు. అనంతరం గ్రామ యువజన సంఘాల యువకులు రక్తదానాన్ని చేశారు. గ్రామ మద్యపాన నిషేధ శాఖ కమిటీ సంఘం ప్రతినిధులు డీస్పీ రవి, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నాయకులు బైరు వెంకన్నగౌడ్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత భూపతి రాములు, సొంత ఖర్చులతో గ్రామంలో రోడ్లకు మరమ్మతు చేసిన సంధ్యాల నాగార్జునను డీఎస్పీ రవి సన్మానించారు. కార్యక్రమంలో మండల జేఏసీ బాధ్యులు దండా వెంకటరెడ్డి, దొంతగాని కరుణాకర్ గౌడ్, గంపల కృపాకర్ గూగుల్ గణేష్ పాల్గొన్నారు.

Local News



# పండిన ప్రతి గింజను కొంటాం

## ■ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘన్‌పూర్ , మన చౌరాస్తా :** రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అయినవోలు మండలం, గర్మిళ్లపల్లి, వెంకటాపుర్ గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. బోనస్ ఇవ్వడం కలలో మాట అని ప్రతిపక్ష పార్టీలు, మధ్య దళారులు రైతులను ప్రలోభ పెట్టి అధికార పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అర్హులైన రైతన్నలకు 2 లక్షల వరకు రుణమాఫీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. రైతు రుణమాఫీకి రూ. 18 వేల కోట్లు విడుదల చేశామని.. మిగిలిన 13 వేల కోట్లను కూడా ఈ డిసెంబర్ నెలలో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీలు, గోనె సంచుల కొరత లేకుండా చూడాలని అన్నారు. అనంతరం అయినవోలు మండలం, గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన 6 మంది లబ్ధిదారులకు రూ. 6 లక్షల696 ల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అలాగే ఇద్దరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 47 వేల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన 5 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను , 5గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకుల, తదితరులు పాల్గొన్నారు.

## సమన్యాయం కోసం సమగ్ర సర్వే..

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేతో రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలం కేంద్రంలోని మోడల్ కాలనీలో జరుగుతున్న సమగ్ర సర్వేను ఎమ్మెల్యే పరిశీలించారు. కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన మొదలైన వివరాలతో పొందుపరచబడిన సమగ్ర సర్వే బుక్ లెట్ పై ప్రజలకు వివరించారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.



## సార్.. ఒక సెల్ఫీ

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా పాలనలో తనదైన శైలిలో ముందుకు సాగుతూ అందరి మన్ననలు పొందుతున్నారు. ముఖ్యంగా పాఠశాలల పరిశీలనలో చిన్నారులతో ఆయన ఆప్యాయంగా కలిసిపోతుంటారు. శనివారం పాలకుర్తిలో జరిగిన సమగ్ర సర్వే తీరును పరిశీలనకు వెళ్లిన కలెక్టర్‌తో ఓ చిన్నారి సార్.. ఒక సెల్ఫీ అంటూ ఇలా ఫొటో దిగింది.

- మన చౌరాస్తా, పాలకుర్తి






## రెవెన్యూ డివిజన్ సీపీఎం పోరాటం

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మోకు కనకారెడ్డి

చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం, నియోజకవర్గ కేంద్రం కోసం సీపీఎం ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మోకు కనకా రెడ్డి అన్నారు. శనివారం రోజున చేర్యాల పట్టణ 20వ మహాసభలు స్థానిక వాసవి గార్డెన్‌లో పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, ముస్త్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ మాసభలో సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కామన్ గోపాలస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ నియోజకవర్గ కేంద్రం ఏర్పాటు చేయాలని తమ పార్టీ ఆధ్వర్యంలోని ఎనిమిది సంవత్సరాల కాలంలో వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆనాటి పాలకుల అనాలోచిత నిర్ణయాల మూలంగా డిలిమిటేషన్‌లో నియోజకవర్గ కేంద్రం తరలిపోవడం, సిద్దిపేట జిల్లా అయిన తర్వాత చేర్యాల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉన్న తరుణంలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని పోరాటం కొనసాగిస్తున్నామని అన్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పడ్డ తర్వాత చేర్యాల కొమరవెల్లి మండలాలను సిద్దిపేట రెవిన్యూ డివిజన్‌లో కలపగా మద్దూరు, ధూళ్మిట్ట మండలాలను హుస్నాబాద్ రెవిన్యూ డివిజన్‌లో కలపడంతో చేర్యాల, కొమరవెల్లి, మద్దూరు, దూళ్మిట్ట మండలాలను హుస్నాబాద్ ఏసీపీ పరిధిలో కలిపారని.. ఇలా చేయడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇది చేర్యాల ప్రాంతం ఉనికికే ప్రమాదమని, ఈ ప్రాంత అస్తిత్వాన్ని కాపాడాలంటే, ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే అన్ని అర్హతలు కలిగిన ఈ నాలుగు మండలాలను రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, పాత చేర్యాల నియోజకవర్గాన్ని తిరిగి సాధించేంతవరకు సీపీఎం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ మహాసభలో సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, చొప్పరి రవికుమార్, బండ కింద అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజ్, మండల కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి, రాళ్ల బండి భాస్కర్, ఆముదాల రంజిత్ రెడ్డి, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, బుట్టి చందు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కౌన్సిలర్ నరేందర్ జన్మదిన వేడుకలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ యువ నాయకుడు ఆడెపు నరేందర్ జన్మదిన వేడుకలు చేర్యాల పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది భూమిగారి మనోహర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మా ఆగంరెడ్డి, కౌన్సిలర్ పశ్చిమద్ల సతీష్, దాసరి శ్రీకాంత్ తదితరుల సమక్షంలో నరేందర్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు తడక లింగమూర్తి, అందె బీరయ్య, జవహరుద్దీన్, అందె నాని, శ్రీనివాస్ గౌడ్, అందె అశోక్ పాల్గొన్నారు.

General News



# బోథ్‌లో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

**ఆదిలాబాద్, మన చౌరాస్తా :** సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ చించిన ఘటనకు నిరసనగా బోథ్‌లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశాయి. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను ముందుగా ప్రధాన వీధుల గుండా ఊరేగించి అంబేద్కర్ చౌరస్తా దగ్గర దహనం చేశారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలు చింపడం రౌడీయిజమే అన్నారు. గతంలో ఇక్కడ ఫ్లెక్సీ రాజకీయాలు లేవని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అహంకారంతో తన ఫ్లెక్సీలే తప్ప ఇతర ఫ్లెక్సీలు ఉండకూడదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే ఇలాంటి ఘటనలకు పూనుకుంటున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఆధిపత్యం వదిలి అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఆడే వసంత్, ముఖ్య కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## మలేషియాలో మన కళాకారులు

మలేషియా తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల్లో జనగామ కళాకారులు పాల్గొన్నారు. కౌలాలంపూర్‌లో జరిగిన కార్యక్రమాల్లో జిల్లాకు చెందిన పేరిణి నాట్యాచార్యులు సంతోశ్‌కుమార్ బృందం పాల్గొంది. ఆయనతో పాటు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ అవార్డు గ్రహీత రాజ్కుమార్, సినీ ప్రముఖులు, జబర్దస్త్ ఆర్టిస్టులు, గోరెటి తెలంగాణ కళాకారులు మలేషియాకు వెళ్లిన వారిలో ఉన్నారు. - మన చౌరాస్తా, జనగామ







## దుకాణాదారులను ఆదుకోవాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని విజయ షాపింగ్ మాల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పక్కనే ఉన్న దుకాణాలు కూడా కాలిపోయాయని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా చాంబర్‌లో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. అగ్ని ప్రమాదంలో వ్యాపారులు సర్వం కోల్పోయారని, బాధిత వ్యాపారులందరినీ వారి నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, వ్యాపారులు స్వర్గం శ్రీనివాస్, స్రవంతి, బెలిదే రాజశేఖర్, పిట్టల విశ్వనాథం, వీర మల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## అవసరార్థులకు చేయూత నివ్వడం

## లయన్స్ లక్ష్యం : కన్న

**నర్మెట, మన చౌరాస్తా :** సమాజంలోని అవసరార్థులకు సేవ చేద్దాం నినాదంతో 1917 లో స్థాపించిన లయన్స్ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ విశ్వ వ్యాప్తంగా 210 దేశాలకు పైగా విస్తరించి కోట్లాది రూపాయల విలువ గల సేవలు సాలీనా లక్షలాది మందికి సేవ చేయడం జరుగుతున్నదని ఆ సంస్థ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. శనివారం ఉదయం లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో నర్మెట మండలంలోని హనుమంత పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన వితరణ కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు పబ్బ చంద్రశేఖర్ ఆర్థిక సాయంతో నూతన అల్మర (బీరువ) ను వితరణ చేస్తూ ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ కు అలమర తాళం చెవిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పబ్బ చంద్రశేఖర్ ఆర్థిక సాయంతో చదువులో ఉత్తములైన విద్యార్థులకు నగదు బహుమతులు, విద్యార్థులందరికీ పెన్నులు, పెన్సిల్లు వితరణ చేశారు. తొలుత స్వాగతం తెలిపిన ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ తాను ఏ పాఠశాలలో పనిచేసిన ఆ పాఠశాల అభివృద్ధికి కోరిందే తడవుగా ఆర్థిక సాయం చేసి ప్రోత్సహించిన లయన్స్ క్లబ్ నాయకుడు పబ్బా చంద్రశేఖర్ సేవా నిరతిని కొనియాడుతూ అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# క్యూట్.. కేతిక




**మన చౌరాస్తా, సినిమా :** కేతిక శర్మ.. ఈ ముద్దుగుమ్మకు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ ఉంది. షార్ట్స్ ఫిల్మ్స్, రీల్స్ ద్వారా నెట్టింట ఫేమస్ అయిన ఈ బ్యూటీకి సినిమాల్లో ఆఫర్స్ వచ్చాయి. చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపింది. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ సరసన రొమాంటిక్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2021లో విడుదలైన ఈ మూవీకి మిక్స్డ్ టాక్ అందుకుంది. ఆ తర్వాత లక్ష్య, రంగ రంగ వైభవంగా, బ్రో చిత్రాలతో అలరించింది. ఈ అమ్మాడికి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి.. కానీ ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం అందుకోలేదు. చివరిసారిగా బ్రో చిత్రంలో కనిపించిన ఈ ముద్దుగుమ్మ చేతిలో ఇప్పుడు ఒక్క సినిమా కూడా లేనట్లు తెలుస్తోంది. అయితే నెట్టింట మాత్రం రచ్చ చేస్తోంది. ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా లంగావోణిలో అచ్చం పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తూ అట్రాక్ట్ చేస్తుంది. ఓర చూపులతో కవ్విస్తూ కట్టిపడేస్తోంది ఈ ముదుగుమ్మ. ప్రస్తుతం ఈ బ్యూటీ ఫోటోస్ వైరల్ గా మారాయి.